

హౌసింగ్ లక్ష్యాలను పూర్తి చేయాలి : జెసి

ప్రజాశక్తి - కడప

జిల్లాలోని హౌసింగ్ కార్యక్రమం పారదర్శకంగా నిర్వర్తించి, లక్ష్యాలను పూర్తిగా చేరుకోవాలని జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో హౌసింగ్ ప్రగతి అంశంపై మండల, మున్సిపాలిటీ వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ హౌసింగ్ లబ్ధిదారులకు ఎస్‌హెచ్‌జిల ద్వారా అందిస్తున్న రూ.35 వేల రుణాన్ని అర్హత గల అందరికీ పూర్తిగా ఇప్పించాలన్నారు. ఈ అంశంలో వేరే జిల్లాల కంటే మన జిల్లా వెనుకబడి ఉందని, వెంటనే అందరికీ రుణాలు అందచేసి హౌసింగ్ కార్యక్రమంలోని అన్ని దశలను పూర్తి చేసి ప్రగతి సాధించాలని ఆదేశించారు. సమావేశంలో డిఆర్‌డిఎ పీడి, యాంకర్ పర్సన్లు, ఎపిఎంలు పాల్గొన్నారు.

బీరం శ్రీధర్‌రెడ్డి పాఠశాల విద్యార్థి
అనుమానాస్పద మృతి



పాఠశాల వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థి బంధువులు

విద్యార్థి మృతదేహం వద్ద రోదిస్తున్న తల్లి, బంధువులు

విద్యార్థి కడుపు వద్ద తీవ్రగాయం

ఆందోళనకారులపై లాఠీఛార్జి చేస్తున్న పోలీసులు

శరీరంపై తీవ్రగాయాలు
పాఠశాల వద్ద తల్లిదండ్రుల ఆందోళన
ఫర్నీచర్ ధ్వంసం - తీవ్ర ఉద్రిక్తత
ఆందోళనకారులపై పోలీసుల లాఠీఛార్జ్
పాఠశాల గుర్తింపు రద్దు
ఐదుగురితో కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి -ఖాజీపేట

మండలంలో విషాదం చోటుచేసుకుంది. కొత్త నెల్లూరు సమీపంలోని బీరం శ్రీధర్‌రెడ్డి పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి సోహిత్(11) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ సంఘటన జిల్లాలో కలకలం రేపింది. మృతుడు సోహిత్ తల్లిదండ్రులు నాగరాజు, లలిత పాఠశాల ఆందోళనకు దిగారు. పాఠశాల సిబ్బంది కొట్టడంతోనే తమ బిడ్డ మృతి చెందారని తల్లిదండ్రులు, బంధువులు ఆరోపించారు. మృతదేహంపై కమిలిన గాయాలు ఉండడంతో అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు బంధువులు అనుమానం వ్యక్తం చేశారు. పులివెందులకు చెందిన సోహిత్ బీరం శ్రీధర్‌రెడ్డి పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. పాఠశాలలోని వసతి గృహంలో ఉంటూ విద్యను అభ్యసిస్తున్నాడు. శనివారం ఉదయం విద్యార్థి కడుపునొప్పిగా ఉందని చెప్పడంతో పాఠశాల యాజమాన్యం.. విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. విద్యార్థిని ద్విచక్ర వాహనంలో చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోని మృతి చెందాడు. విద్యార్థి మృతదేహాన్ని పాఠశాల వద్దకు తీసుకెళ్లి పరిశీలించగా శరీరంపై కమిలిన గాయాలు ఉండడంతో విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుగా మున్నీరుగా విలపించారు. సోహిత్ శరీరంపై గాయాలు ఉండటంతో పాఠశాల వద్దకు వచ్చి ప్రశ్నిస్తే తమకు తెలియదని పాఠశాల యాజమాన్యం సమాధానం దాటవేశారన్నారు. విద్యార్థి మృతికి పాఠశాల యాజమాన్యం, హాస్టల్ వార్డనే కారకులని పూర్తిస్థాయిలో విచారణ జరిపి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. వసతి గృహంలో ఉంటున్న సిబ్బంది తమ బిడ్డను కొట్టారని బంధువులు ఆరోపించారు. హాస్టల్లో ఏం జరిగిందో సిసి కెమెరాల పుటేజీని పరిశీలించాలని కోరినా పోలీసులు కానీ పాఠశాల యజమాన్యం కానీ స్పందించలేదని తల్లిదండ్రులు ఆరోపించారు. తమకు న్యాయం జరిగేంతవరకు కదిలే ప్రసక్తే లేదని విద్యార్థి బంధువులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘ నాయకులు పాఠశాల ఎదుట బైఠాయించారు. యాజమాన్యం వచ్చి విషయం చెప్పేంతవరకూ ఇక్కడ నుంచే కదిలే ప్రసక్తే లేదంటూ ఆందోళనకు దిగారు. ఆందోళనకారులు పాఠశాల కిటికీ అద్దాలను పగలగొట్టారు. సాయంత్రం నాలుగు గంటల వరకు పాఠశాల ఆవరణంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. మైదుకూరు డిఎస్‌పి శ్రీధర్‌గౌడ్, సిఐలు నరేంద్రారెడ్డి, వెంకట చలపతి, అశోక్‌రెడ్డి, ఎస్ఐ కులాయప్ప సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపుచేసే ప్రయత్నం చేశారు. ఒకానొక సందర్భంలో ఘర్షణ వాతావరణం



ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు


నెలకొనడంతో ఘర్షణ చోటు చేసుకోకుండా భారీగా మోహరించిన పోలీసులు ఆందోళనకారులపై లాఠీఛార్జ్ చేశారు. పోలీసులు జోక్యంతో తల్లిదండ్రులు, బంధువులు సోహిత్‌ను పోస్టుమార్టంకు రిమ్స్‌కు తరలించారు. సోహిత్ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

న్యాయం చేయాలి : సోహిత్ తల్లిదండ్రులు

తమకు న్యాయం చేయాలని సోహిత్ తల్లిదండ్రులు నాగరాజు, లలిత డిమాండ్ చేశారు. తమ కుమారుడు మృతికి పాఠశాల యాజమాన్యమే కారకులని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తమ కుమారుడు మృతి చెందినా పాఠశాల యాజమాన్యం పట్టించుకోకపోవడం, కడుపునొప్పితో బాధపడుతున్నా ఆసుపత్రిలో చేర్పించకపోవడం పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యానికి నిదర్శమని పేర్కొన్నారు. పాఠశాలను సీజ్ చేసి తమకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. పోలీస్‌లు సైతం పాఠశాల యాజమాన్యానికే వత్తాసు పలుకుతున్నారని, తమకు న్యాయం చేస్తారన్న నమ్మకం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగదన్న నమ్మకం తమలో లేదని అందుకే ఫిర్యాదు చేయలేదని తల్లిదండ్రులు పేర్కొన్నారు.

పాఠశాల గుర్తింపు రద్దు

బీరం శ్రీధ ర్‌రెడ్డి పాఠశాలలో విద్యార్థి మృతి కారణంగా పాఠశాలకు అన్ని అనుమతులు రద్దు చేస్తూ డిఇఒ రాఘ వరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. జరిగిన ఘటనపై పూర్తి స్థాయిలో ఐదుగురు సభ్యులతో కూడిన నిజనిర్ధారణ కమిటీ ఏర్పా టు చేసినట్లు పేర్కొన్నారు. విచా రణ కమిటీ చైర్మన్‌గా ఎండిఎం ఎడి, సభ్యులుగా ఎంఇఒ-1 ఎంఇఒ-2, డిప్యూటీ ఇఒ, తహశీ ల్దార్‌లను నియ మించారు. ఉత్తం ర్వులను తక్షణం అమలయ్యేలా చర్యలు చేపట్టారు. ఆదివారం పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.



Proceedings of the District Education officer , Y S R district .

Present : Y Raghava Reddy , B A Ed (NCERT), MA & M Ed

Rc No . A& I / 2023. Dated 01/07/2023.

Sub:- Death of a student by name Mr Suhaith of 6th class at B Sridhar Reddy School , Khajipet , YSR district - It was a suspicious death as reported in the media as there are some injuries- ordering for immediate closure of the school and constituting a 5 man committee enquiry chaired by AD-MDM - orders - issued.

Ref: Message in social media
2. Report from the MEO, Khajipet

&&&&&

The attention of the management of Beeran Sreedhar Reddy school , Khajipet is invited to the subject cited above where a student by name Mr Suhaith of 6th class died . As seen from the photos of the boy having injuries on the body , it is almost a suspicious death for which the management is totally held responsible .

In view of the above the following actions are taken :

1. The school is closed and other statutory permissions are withdrawn with immediate effect .
2. The 5 man committee is constituted with AD- MDM as chairman and MEO-1 & 2 , Dy E O , Kadapa and Tahsildar as the members to conduct detailed inquiry .
3. The MEOs -1 &2 shall take responsibility to inform parents to take boarding students home and conduct parents meeting tomorrow to shift students to schools of their choice .
4. The MEO-1 shall file the complaint with the police as it is a suspicious death .

Hence the proceedings shall be acknowledged .

(Raghava Reddy Yeddala)
DEO.

To
The corespendent of the school ,
The HM of the school ,
The MEO I & II of Kazipet,
The AD -MDM of this office ,
The Tahsildar , Khajipet .
The Dy EO, Kadapa .
Copy submitted to the RJDSE, Kadapa for information.
Copy submitted to the CSE, Amaravathi.

పాఠశాల గుర్తింపును రద్దు చేస్తూ డిఇఒ ఇచ్చిన ఉత్తుర్వులు

యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : సిఐటియు

ఆరవ తరగతి విద్యార్థి సోహైల్ మృతికి కారణమైన బీరం శ్రీధర్‌రెడ్డి విద్యా సంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కామనూరు శ్రీనివాసులరెడ్డి, బి.మనోహర్ డిమాండ్ చేశారు. విద్యార్థి మృతి బాధాకరమన్నారు. విద్యార్థి మృతిపై విచారణ చేపట్టాలన్నారు. విద్యా సంస్థల గుర్తింపును వెంటనే రద్దు చేయాలన్నారు. లక్షలాది రూపాయలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పీక్క తింటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇట్లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

విద్యా సంస్థను సీజ్ చేయాలి : డివైఎఫ్ఐ

విద్యార్థి మృతికి కారణమైన బీరం శ్రీధర్‌రెడ్డి విద్యా సంస్థను సీజ్ చేయాలని, యాజమాన్యంను అరెస్టు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వి.శివకుమార్ నగర కార్యదర్శి డి.ఎం.ఓబులేసు డిమాండ్ చేశారు. విద్యార్థి కుటుంబానికి రూ.50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఇంటర్మీడియట్, స్కూలు, హాస్టల్, నీట్ కోచింగ్ రకరకాల పేర్లతో నడుపుతూ లక్షలాది రూపాయలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పీక్క తింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి తొడకు గాయమైనట్లు ఉన్నదన్నారు. ఈ విద్యా సంస్థపై అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతోనే యాజమాన్యం అడ్డూఅదుపులేకుండా పోతోందన్నారు. పాఠశాల విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ప్రభుత్వ పాఠశాలలకే పరిమితం కాకుండా ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థలను తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు

విద్యార్థి మృతిపై విచారణ చేపట్టాలి : విద్యార్థి సంఘాలు

విద్యార్థి మృతిపై విచారణ చేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. యాజమాన్యంపై చర్యలు తీసుకొని విద్యా సంస్థను సీజ్ చేయాలని తెలిపారు. బీరంరెడ్డి పాఠశాలను సీజ్ చేయాలని, విద్యార్థి కుటుంబానికి రూ.50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా తిరుమలేష్ డిమాండ్ చేశారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, డిఇఒ రాఘవరెడ్డి ప్రభుత్వ పాఠశాలలకే పరిమితం కాకుండా ప్రయివేట్ విద్యాసంస్థల్లో పర్యటించాలన్నారు.



విద్యార్థిని చికిత్స నిమిత్తం బైక్‌పై ఆస్పత్రికి తీసుకెళ్తున్న బంధువులు

మనస్సాక్షితో పని చేయండి

పాఠశాలల తనిఖీల్లో రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్

ప్రజాశక్తి-పోరుమామిళ్ల/కలసపాడు



విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సెక్రటరీ

ఉపాధ్యాయులు మన స్సాక్షితో పని చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్ పేర్కొ న్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా ర్థులను నిలబెట్టి చదువు నేర్పుతున్న ఉపాధ్యాయుడిపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ పిల్లలకు ఇదే విధంగా విద్యను నేర్పు తారా.. మన స్సాక్షితో పని చేయండి అన్నారు. బ్లాక్ బోర్డు బదులుగా రైటింగ్ ప్యాడ్‌ను ఉపయోగిస్తున్న ఉపా ధ్యాయునిపై ఆగ్రహించారు. నాడు, నేడు పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, ఎందుకింత ఆల సత్వం వహిస్తున్నారని జిల్లా ఉన్నతాధికారులు, సచి వాలయ సెక్రటరీలు నిద్ర పోతున్నారా అని ప్రశ్ని ంచారు. విద్యావ్యవస్థలో మార్పులు రావాలంటే ప్రక్షాళన చేయాలన్నారు. కింది స్థాయి అధికారులు పనితీరు అదే విధంగా తయారైందని వాపోయారు. 9వ తరగతి విద్యార్థులు ఎందుకు యూనిఫామ్ వేసుకోని రావలేదని ప్రశ్నించగా టైలర్ దగ్గర ఉన్నా యని సమాధానమిచ్చారు. విద్యార్థులకు యూ నిఫాం అందివ్వడంలోనే ఉపాధ్యాయులు అలసత్వం వ్యవ హరించడం తెలుసుకొని వారిపై మండి పడ్డారు. ఆయన వెంట ఆర్‌జెడి వెంకట కృష్ణారెడ్డి , సచి వాలయ సెక్రెటరీ రఘురాములు, డిఇఒ రాఘవరెడ్డి, ఎస్ఎస్ఎ పిఒ అంబవరం ప్రభాకర్ రెడ్డి, ఆర్ఐఒ రమణ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

బద్వేల్‌లో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్‌కు ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేల్ చుట్టూ పరిసర ప్రాంతాల్లో చదువు తున్నటు వంటి వందల మంది ఇంటర్మీ డియట్ విద్యార్థులు ప్రయివేట్ విద్యాసంస్థల్లో ఫీజులు కట్టలేక అవస్థలకు గురవుతున్నారు.

నాడు-నేడు పనులు తనిఖీ

కలసపాడు మండలంలోని బాలుర, బాలికోన్నత పాఠశాలలో చేపట్టిన నాడు-నేడు పనులను విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ తనిఖీ చేశారు. పనులు విద్యార్థులకు ఉపయోగకరంగా ఉన్నవా ,లేవా, అని పరిశీలించారు. అనంతరం గ్రామాలలోకి వెళ్లి తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద, అమ్మ ఒడిలాంటి పథకాలు ప్రజలకు అందుతున్నాయా, లేవా ,అని ఆయన ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఉపాధ్యాయులు సక్రమంగా పాఠాలు చెబుతున్నారా లేదా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సబ్జెక్టుల వారిగా ప్రశ్నిస్తూ వారిలోని సృజనాత్మకతను వెలికి తీశారు. కార్యక్రమంలో ఎంఇఒ మస్తాన్ వల్లి, హెచ్ఎం మెర్సీ మాలిని పాల్గొన్నారు.

పథకాల లబ్ధే 'జగనన్న సురక్ష' లక్ష్యం

ప్రజాశక్తి - కడప అర్బన్

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ వంద శాతం సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు అందాలనే ప్రధాన ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 'జగనన్న సురక్ష' అనే కార్యక్రమాన్ని అమలు చేస్తోందని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా పేర్కొన్నారు. శనివారం1, 2, 13, 40వ డివిజన్లలోని 8 సచివాలయాల్లో ఉపముఖ్యమంత్రి, నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి 'జగనన్న సురక్ష' శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వీస్ రిక్వెస్ట్ స్పాట్ రిజిస్ట్రేషన్, దరఖాస్తుల పరిశీలన కౌంటర్లను ఆయన పరిశీలించి శిబిరానికి హాజరైన స్థానిక ప్రజలను పలకరించి ప్రభుత్వ సేవల గురించి అడిగారు. ఈ నెల 30 వరకు కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగస్వాములవుతున్న అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, తహశీల్దార్ శివరామిరెడ్డి, సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట : మండలంలోని చింతరాజుపల్లి గ్రామ సచివాలయంలో శనివారం నిర్వహించి జగనన్న సురక్ష కార్యక్రమంలో సుమారు 251 మందికి ఆయా సర్టిఫికెట్లను ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి జనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర గిద్దంకుల శాఖ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్ బొద్దే నాగమ్మ, బొద్దే రమణ, మండల వైసిపి కన్వీనర్ గజ్జల శ్రీనివాసులు రెడ్డి, జెసిఎస్ ఇన్‌ఛార్జి రఘురాం రెడ్డి, సుబ్బారెడ్డి, ఎర్రయ్య నాయుడు, కదరయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కలసపాడు : శనివారం రామాపురం గ్రామంలో జగనన్న సురక్ష పథకాన్ని ఎంపిడిఒ మహబూబ్‌బీ ప్రారంభించారు.కార్యక్రమంలో జెసిఎ కన్వీనర్ చిత్తా రాజశేఖర్‌రెడ్డి, జడ్‌పిటిసి అంకన గురివిరెడ్డి, ఎంపిపి నారాయణ, మాజీ ఎంపిపి సుధా రామకృష్ణారెడ్డి, సర్పంచ్ బాలుడు వెంకటయ్య, తహశీల్దార్ రవీంద్రారెడ్డి పాల్గొన్నారు. **పోరుమామిళ్లటౌన్ :** మండలంలోని సచివాలయం-1లో గనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ సుధా, ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. తరువాత గానుగపెంటలో ఆర్‌బికెను ప్రారంభించారు. రంగసముద్రం గ్రామ పంచాయితీ సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఖైదీల ఆరోగ్యంపై జాగ్రత్తలు అవసరం

కడప : ఖైదీల ఆరోగ్య విషయం పట్ల ఎప్పటికప్పుడూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అడి షనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం. ప్రదీప్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన పురుషుల, మహిళల కేంద్ర కారాగారాలను సందర్శించారు. అక్కడ న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వ హించారు .వైద్యులు ఎప్పటికప్పుడూ తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. కార్యక్రమంలో జైలర్లు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

క్రికెట్‌లో చిత్తూరు, నెల్లూరు జట్ల విజయం

ప్రజాశక్తి - కడప

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎసిఎ స్టేడియం, కెఒఆర్ఎం క్రికెట్ మైదానాల్లో శనివారం నిర్వహించిన వేర్వేరు మ్యాచ్‌లలో చిత్తూరు, నెల్లూరు జట్లు విజయం సాధించాయి. ఎసిఎ సౌత్ జోన్ అండర్ - 19 వన్డే క్రికెట్ టోర్నమెంట్‌ను ఎసిఎ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో అనంతపురం జట్టుపై 68 పరుగుల తేడాతో చిత్తూరు జట్టు విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన చిత్తూరు జట్టు 41.2 ఓవర్లలో 155 పరుగులకు ఆల్ అవుట్ అయింది. కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో జరిగిన వేరొక మ్యాచ్‌లో కడప జట్టుపై 6 వికెట్ల తేడాతో నెల్లూరు జట్టు ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన కడప జట్టు 30.2 ఓవర్లలో 120 పరుగులకు ఆల్ అవుట్ అయింది.

పొలికేక
ప్రజా'దృష్టి'

విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ వామపక్షాలు పొలికేక వేయడం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం ఇటీవల ట్రూ అప్ ఛార్జీల పేరిట ఐదు రకాల వడ్డింపులను వసూలు చేస్తుండడం తెలిసిందే. దీనిపై సిపిఎం, సిపిఐ, టిడిపి సంయుక్తంగా నిరసన కార్యక్రమాలను చేపట్టిన సంగతి తెలిసిందే. సిపిఎం, సిపిఐ నాయకత్వాలు సంతకాల సేకరణ కార్యక్రమం మొదలుకుని విద్యుత్ భవన్ ఎదుట నిరసనలు, రౌండ్‌టేబుల్ కార్యక్రమాలు వరకు నిరసనల పరంపర కొనసాగుతోంది. అయినప్పటికీ రాష్ట్ర పాలకుల్లో చలనం కనిపించడం లేదు. దశాబ్ద కాలం కిందట వినియోగించిన విద్యుత్ యూనిట్లకు ట్రూ అప్ ఛార్జీల పేరిట ఐదు రకాలుగా అదనపు భారాలను మోపడం తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. విద్యుత్ రెగ్యులేటరీ అథారిటీ ట్రూ అప్ ఛార్జీల పేరిట ప్రజాభిప్రాయం తీసుకున్నామనే పేరుతో ఇష్టారాజ్యంగా వసూలు చేస్తుండడం విస్మయాన్ని కలిగిస్తోంది. దశాబ్దాల కిందట యూనిట్లకు అదనపు ఛార్జీలను వసూలు చేస్తుండడం అటుంచితే ఇళ్లలో అద్దెలకు ఉన్న వారి సంగతి ఆందోళన కలిగివస్తోంది. ఎవరో వాడిన విద్యుత్ యూనిట్లకు ప్రస్తుతం ఉన్న వారు ఛార్జీలు చెల్లించాల్సి రావడవేమిటనే వాదన వినిపిస్తోంది. దీనికి రెండు రకాల కేటగిరీల పేరుతో సమానంగా వసూళ్లు చేస్తున్నామని విద్యుత్ శాఖ అధికారులు చెబుతుండడం సమజసంగా లేదనే విమర్శవినిపిస్తోంది. దశాబ్దం కిందట ఎవరో ఇష్టానుసారంగా వాడిని విద్యుత్ యూనిట్లకు ఇప్పుడు అద్దెకు దిగిన కుటుంబాలు చెల్లించాల్సి రావడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. కమర్షియల్ సర్వీసులకు ముందస్తు అడ్వాన్స్ పేరుతో భారీ ఛార్జీలను వసూలు చేస్తున్నారు. ముందస్తు అడ్వాన్స్‌లు చెల్లించడమేమిటి, అనంతరం వచ్చే బిల్లుల్లో తగ్గించు కోవడమేమిటనే వాదన వినిపిస్తోంది. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది మేలో డొమిస్టిక్, వ్యవసాయ, కమర్షియల్, ఇండ్రస్టియల్ సర్వీసుల నుంచి 13.57 కోట్లు యూనిట్ల విద్యుత్ వినియోగమైంది. కమర్షియల్, ఇండస్ట్రియల్ సర్వీసుల నుంచి ఇటువంటి భారాల్ని పూడ్చుకోవాలి. లేనిపక్షంలో ప్రభుత్వాలే ఇటువంటి భారాలను భరించడం సమంజసంగా ఉంటుందని చెప్పకోవచ్చు. రాష్ట్ర చరిత్రలో ఇప్పటికే విద్యుత్ పోరాటాలది ప్రత్యేక స్థానం. ఇటువంటి పరిస్థితుల్లో ఎపి విద్యుత్ రెగ్యులేటరీ మండలి ఇటువంటి అదనపుఏ భారాల్ని మెగా ఇండస్ట్రియల్ సర్వీసులు నుంచి లేదా, ప్రభుత్వాల బొక్కసం నుంచి రాబట్టుకో వడం కొంతవరకు సమంజసంగా ఉంటుందేమో ఆలోచించుకోవాల్సి ఉంది. ఉమ్మడి జిల్లాలోని ఎనిమిదిన్నర లక్షల కుటుంబాలపై భారాలను ఇంతలంతలుగా భారాలు మోపడం క్షంతవ్యం కాదు. బిపి ఎల్ కేటగిరీలోని వారిపై విద్యుత్ భారాల్ని మోపడం ద్వారా సామాన్యుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడం మినహా ఎటువంటి ప్రయోజనం ఉండదని గమనించాలి. ఇటువంటి ట్రూ అప్ ఛార్జీల పేరుతో కూడిన అదనపు వడ్డింపుల కారణంగా రాజకీయ నష్టం మినహా మరే ఉపయోగం ఉండదనే సత్యాన్ని గ్రహించాల్సి ఉందనడంలో సందేహం లేదు.

- ప్రజాశక్తి- కడప ప్రతినిధి

కెఎస్ఆర్ఎంలో ఘనంగా స్నాతకోత్సవం

ప్రజాశక్తి - కడప అర్బన్



పట్టాలను అందజేస్తున్న డాక్టర్ ఎం. వెంకటరమణమూర్తి, యాజమాన్యం

కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో బిటెక్ 2019 -23 బ్యాచ్ వివిధ బ్రాంచ్‌లో పూర్తి చేసిన విద్యార్థిని, విద్యా ర్థులకు 6 వ స్నాతకోత్సవాన్ని శనివారం కళాశాల కెఒఆర్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీప్ ఓషన్, మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్, సెంటర్ ఫర్ కోస్టల్ రీసెర్చ్ ఢిల్లీ సంచాలకులు డాక్టర్ ఎం. వెంకటరమణమూర్తి హాజరయ్యారు. విద్యార్థులకు పట్టాలను అందించడంతో పాటు, బ్రాంచ్ వారీగా సివిల్ విభాగంలో (రాగి దివ్య), ఈఈఈ విభాగంలో (డీ. కరిష్మా), మెకానికల్ విభాగంలో ఎం.కిరణ్ కుమార్, ఇసిఈ విభాగంలో (వి.యువరాజు), సియస్‌సి విభాగంలో (ఎం.హరిస్వర్ రెడ్డి)లకు, కాలేజ్ టాపర్ ఈఈఈ విభాగం విద్యార్థినీ (డి.కరిష్మా)కి ప్రశంసా పత్రం, మెడల్ అందించారు. అన ంతరం కళాశాల వైస్ చైర్మన్ కందుల మదన్‌మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం సోలార్ టూ వీలర్ బైక్ పార్కింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్ర మంలో కళాశాల కరస్పాండెంట్, సెక్రెటరీ అండ్ ట్రేసరీ కందుల రాజేశ్వరమ్మ, జవ హర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (అనంతపురం) నామిని డాక్టర్ ఎస్. వసుందర, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ఎస్.ఎస్ మూర్తి, కె ఎల్ ఎం మహిళ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి. రత్నమ్మ, వివిధ విభాగాల అధిపతులు, డీన్‌లు, ప్రోగ్రాం కన్వీనర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ పి.కిషోర్ కుమార్ రెడ్డి, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, కళాశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

3న నిరసన ధర్నా : డివైఎఫ్ఐ

కడప అర్బన్ : ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలని ఈ నెల 3న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే నిరసన ధర్నా జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, ఎపి ఉద్యోగ పోరాట కమిటీ కన్వీనర్ సిద్దిక్ పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని కోచింగ్ సెంటర్లలో నిరుద్యోగ అభ్యర్థులతో కలిసి ధర్నా కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 14న నిర్వహించాల్సిన ఈవెంట్స్ ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో వాయిదా వేశారని తెలిపారు. తక్షణమే అర్హత పొందిన అభ్యర్థులకు ఫిజకల్ ఈవెంట్స్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డి.ఎం.ఓబులేసు, జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్ రాజ్, రెబ్బ నరసింహులు పాల్గొన్నారు.

పింగళి చిత్రపటం అందజేత

కడప అర్బన్ : జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య చిత్రపటాన్ని టిడిపి నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య చేతుల మీదుగా శనివారం నగరపాలక ఉర్దూ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు ఖాదర్‌బాషకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ పతాకాన్ని ఎగరవేస్తాం కానీ దానిని తయారు చేసిన పింగళిని మరువకూడదని చెప్పారు. జులై 4న వర్ధంతి, ఆగస్టు 2న జయంతి ఉత్సవాలను ప్రభుత్వం నిర్వహించాలని పేర్కొన్నారు.

పుచ్చలపల్లి సంధ్యకు సన్మానం

కడప అర్బన్ : నార్త్ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (నాటా) సమావేశంలో కడప ఆర్తిహోం వ్యవస్థాపకులు పుచ్చలపల్లి సంధ్యను ఘనంగా సన్మానించారు. సంధ్య చేసిన మహిళా అభ్యున్నతి, స్త్రీ సమానత్వం, బాలిక వికాసానికి విశేషకృషి చేస్తున్నారు. ఆమె కృషిని గుర్తించి సత్కరించారు. ఇప్పటి వరకు 6వేల మంది బాలికలకు ఆశ్రయం కల్పించారు. 732 మంది కోవిడ్ ద్వారా అనాథలైన విద్యార్థుల సంరక్షణ బాధ్యతను, 1,500 మంది విద్యార్థుల చదువుకు ఆర్థిక సాయం అందించారు. జిల్లాలో ఉన్న 795 మంది విద్యార్థులు ఆర్తి స్కూల్‌లో నాణ్యమైన విద్యను అభ్యసించడానికి చేయూ తని స్తున్నారు. కోవిడ్ సమయంలో జిల్లా ప్రజలను ఆదుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంధ్యాను వైఎస్ఆర్ లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డుతో ఘనంగా సత్కరించారు.

మలబార్‌లో మైన్ డైమండ్స్ ప్రదర్శన

కడప అర్బన్ : ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఉషారాణి, డాక్టర్ ఆశా అన్నారు. శనివారం నగరంలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంలో 'మైన్ డైమండ్స్' షోని ప్రారంభించారు. ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు, ప్లాటినం ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారన్నారు. కడప షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించడం సంతోషకరమన్నారు.మలబార్ గోల్డ్ స్టోర్ హెడ్‌లెసన్ సత్యన్ మాట్లాడుతూ మలబార్ గ్రూప్ సంస్థ తమ వార్షిక ఆదాయంలో నుంచి కొంత భాగం ఆరోగ్యం, ఉచిత విద్య, నిరుపేదలకు గృహ నిర్మాణం, మహిళా సాధికారిత, పర్యావరణ పరిరక్షణ విభాగాలలో తమ వంతు సాయం అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ నెల 6 వ తేదీ వరకు మైన్ డైమండ్ షో కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మార్కెటింగ్ హెడ్ ఇసాక్ బాషా, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.



మైన్ డైమండ్స్‌ను ప్రదర్శిస్తున్న డాక్టర్ ఉషారాణి, డాక్టర్ ఆశా

కోవిడ్ బాధిత మహిళలకు ఉపాధి నైపుణ్య శిక్షణ

కడప అర్బన్ : ఆర్తీ హోం వారు సోనీ మ్యూజిక్ వారి సాయంతో ఆర్తి ఉమెన్ సెంటర్‌లో శనివారం కోవిడ్ బాధిత మహిళలకు ఉపాధి నైపుణ్యత శిక్షణను ఆర్తీ హోం కార్యదర్శి దుర్గా కుమారి ప్రార ంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టైలరింగ్, ఎంబ్రాయిడరీ, బ్యూటిషన్, హౌస్ కీపింగ్, సానిటరీ ప్యాడ్ మేకింగ్, గిఫ్ట్ రాపింగ్ వంటి శిక్షణలను ఉచితంగా ఇస్తు న్నామని తెలిపారు. డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ సమా జంలో మహిళలు ఆర్థికంగా స్థిరపడి వివక్షత రహితంగా ఉండా లని చెప్పారు. శిక్షణలో పాల్గొనడం ద్వారా తమలో నైపుణ్యం పెరు గుతుందని చెప్పారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రభు మాట్లా డుతూ ఆధు నిక ప్రపంచంలో మార్పులకు అనుగుణంగా మారాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ విక్రమ్, అలీ ఖాన్, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

చింతకొమ్మదిన్నె : ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రముఖ డాక్టర్ లక్ష్మణ్ పేర్కొన్నారు, శనివారం నాడు స్థానిక అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ సేవా సమితి (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా డాక్టర్ లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు వివరించారు, మాదకద్రవ్యాలు మానసిక స్థితిపై ప్రభావం చూపడమే కాకుండా శరీరంలోని కేంద్ర నాడీ వ్యవస్థపై పనిచేసే అన్ని అవయవాలపై అస్తవ్యస్తం చేస్తాయని తెలియజేశారు. వీటికి దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు చేతుల్లో ఉందని యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్స్ శంకర్ రెడ్డి, పర్వీన్, కళాశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

వసతి గృహాన్ని తనిఖీ చేసిన రిజిస్ట్రార్

కడప అర్బన్ : నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వ విద్యాలయంలోని వంటశాల, బాయ్స్ హాస్టల్‌ను శనివారం రిజిస్ట్రార్ ఆచార్య ఇసి సురేంద్రనాథ్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన బాయ్స్ హాస్టల్లోని వంటశాల, స్టోర్ రూమ్, విద్యార్థుల గదులను పరిశీలించారు. డైనింగ్ హాల్లో మధ్యాహ్నం విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. అక్కడే భోజనం చేస్తున్న విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. స్టోర్ రూమ్ లో బియ్యం ఇతర వస్తువులను శుభ్రంగా భద్రపరచాలని ఆదేశించారు.

వైద్యులు ప్రాణదాతలు

ప్రజాశక్తి - కడప

వైసిపి జిల్లా కార్యాలయంలో శనివారం వైసిపి డాక్టర్స్ విభాగ అధ్యక్షులు శివనాయక్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన వైసిపి జిల్లా అధ్యక్షులు నగర మేయర్ కె. సురేష్ బాబు, ఎపి ఎస్ఆర్టిసి వైస్ ఛైర్మన్ సిఐటియు జాయింట్ సెక్రటరీ, ఎపి సోషల్ వెల్ఫేర్ బోర్డ్ ఛైర్మన్ పులి సునీల్‌కుమార్ కేక్ కట్ చేసి డాక్టర్లకు తినిపించారు. వైద్య వృత్తి ఎంతో గౌరవ ప్రదమైందని, వృత్తి ధర్మాన్ని తప్పక పాటించి వైద్య సేవలు అందించాలని సందర్భంగా వారు సూచించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి, కార్పొరేటర్ మల్లికార్జున, డాక్టర్స్ సోషల్ అఫ్జల్, వారణాసి ప్రతాప్ రెడ్డి, నగర యువజన అధ్యక్షుడు ఆదిత్య, హెల్త్ అసోసియేషన్ నాయకులు వెంకట్ రెడ్డి, మేనా ప్రసాద్, ఎస్‌సి సెల్ అధ్యక్షులు నాయక్, ఎస్‌సి సెల్ అధ్యక్షులు వినోద్, వెంకట రమణ పాల్గొన్నారు.



వైద్యులను సన్మానిస్తున్న సిపి, ఐంటాక్ సభ్యులు

పొరుమామిళ్ల టౌన్ : సమాజంలో వైద్య వృత్తి ఎంతో గౌరవ ప్రదమైందని రిటైర్డ్ జిల్లా వైద్యాధికారి మార్కారెడ్డి అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని వైష్ణవి పాఠశాల నిర్వాహకులు, కరస్పాండెంట్ రామకృష్ణ వైద్యులను ఘనంగా సన్మానించారు. పట్టణ ప్రయి వేట్ డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. కళ్యాణ చక్రవర్తి, రిటైర్డ్ జిల్లా వైద్యాధికారి మార్కారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ కరుణాకర్, డాక్టర్ సుజన, చిన్నపిల్లల స్పెషలిస్ట్ డాక్టర్ కార్తిక్, డాక్టర్ జయ రాములు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. **కడప అర్బన్ :** ప్రాణదాతలైన వైద్యుల రుణం తీర్చుకోలేమని వన్ టౌన్ సిఐ నాగరాజు అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పాత కలెక్టరేట్‌లోని భారత జాతీయ కళ సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) కార్యాలయంలో శనివారం ఆరుగురు వైద్యులను ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన సత్కారం అనంతరం మాట్లాడుతూ వైద్యులు ప్రాణదాతలని, ఆ వృత్తి నిరంతరం కర్తవ్యం సామాజిక స్పృహతో వ్యవహరించాలని పేర్కొన్నారు. ఆపదలో వచ్చిన బాధితుల చిరునవ్వుతో తిరిగి వెళ్లినప్పుడే వైద్యునికి నిజమైన సంతోషం లభిస్తుందని తెలిపారు. ఇంటాక్ కడప చాప్టర్ కన్వీనర్ లయన్ కె. చిన్నపరెడ్డి అధ్యక్షత మేరకు ఆయన స్వందిస్తూ మొత్తం పాత కలెక్టరేట్ చుట్టూ ఫుట్ లైట్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. సంస్థ పూర్వ కన్వీనర్ ఎస్. ఎలియాస్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ ప్రాచీన వైద్యానికి ఎంతో గొప్ప పేరు ఉందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ లయన్ కె. చిన్న పరెడ్డి, సీనియర్ వైద్యులు డాక్టర్ పుత్తా బాలిరెడ్డి, డాక్టర్ ఆర్.రంగనాథరెడ్డి మాట్లాడుతూ సంస్థ కో కన్వీనర్ పి.వి.సుబ్బారెడ్డి, పోతుల వెంకట్రామారెడ్డి, పద్మప్రియ చంద్రారెడ్డి, బాల యల్లారెడ్డి, ఇర్ఫాన్ కిశోర్, గోలీశంకర్, కొండారెడ్డి, మనీష్, ముఖేష్ పాల్గొన్నారు. **వేంపల్లె :** వైద్యులు ప్రాణదాతలని పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి తెలిపారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ ఎస్ఎఫ్ బాషాను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లాబక్ష్, చార్లెస్, పూల నజీర్, అమర్, సుబ్బరాయుడు, శివ, బద్రి, రామయ్య, నరసింహారెడ్డి, రామకృష్ణ, సుబ్రమణ్యం, ఉత్తన్న, కృష్ణారెడ్డి, గోసెయా, ఖదీర్, ఓబులేసు, గంగాధర్, రసూల్, నాయకులు పాల్గొన్నారు. **చాపాడు :** మైదుకూరు పట్టణంలోని లిటిల్ స్కాలర్స్ పాఠశాలలో శనివారం డాక్టర్స్ డే సందర్భంగా సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు నాగార్జున పాల్గొన్నారు. ఆయనను పాఠశాల సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎ.వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **పులివెందుల టౌన్ :** ప్రజలకు వైద్యులే ప్రత్యక్ష దేవుళ్లని మునిసిపల్ ఛైర్మన్ డాక్టర్ వరప్రసాద్ అన్నారు. 'స్నేహ అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో పులివెందుల ప్రాంతీయ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ డేవిడ్ సెల్వ రాజు, డాక్టర్ ఉషా పరిమళ రాణి, డాక్టర్ నవీన్, కంటి వైద్యులు డాక్టర్ హిమబిందు, గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీప్రియ, వైద్యులు హిమబిందు, డాక్టర్ సుకన్య, రక్తనిధి మెడికల్ అధికారిని డాక్టర్ ఖుర్షిత్, డాక్టర్ తేజ, డాక్టర్ ప్రకృతి, డాక్టర్ జగదీశ్వరు మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వరప్రసాద్, కౌన్సిలర్ కిశోర్, సేవా సమితి అధ్యక్షులు రాజు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు ప్రశాంత్, రాజా, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయనిర్మల, సేవాసమితి నేతలిని టెక్నీషియన్ హరీష్, పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనకే 20 సూత్రాల పథకం

వేంపల్లె : 20 సూత్రాల కార్యక్రమం ఇందిరమ్మ మానస పథకమని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం తెలిపారు. శనివారం 20 సూత్రాల పథకం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేంపల్లెలో మాజీ 20 సూత్రాల పథకం అమలు కమిటీ ఛైర్మన్ తులసిరెడ్డిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1975 జులై 1న నాటి ప్రధాని ఇందిరమ్మ 20 సూత్రాల పథకాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. 20 సూత్రాల పథకం అనేది దారిద్ర్య నిర్మూలన, సామాన్య మానవుని జీవన ప్రమాణాల పెంపే లక్ష్యమన్నారు. కాంగ్రెస్ హయాంలో 2010-11, 2011-12, 2012-13 ఆర్థిక సంవత్సరాల్లో వరుసగా జాతీయ స్థాయిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచిందని తులసిరెడ్డి కృషి ఎంతో ఉందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, రామకృష్ణ, నరసింహారెడ్డి, చార్లెస్, పూల నజీర్, అల్లాబక్ష్, చీకటి చార్లెస్, చెన్నకేశవ, గాలి సుబ్బరాయుడు, శివారెడ్డి, దినకర్, బద్రి, శివ, శివారెడ్డి, అమీర్‌బాషా, గంగాధర్, రసూల్ పాల్గొన్నారు.

రామకృష్ణ సేవలు ప్రశంసనీయం

పులివెందుల రూరల్ : వేముల మండలం తుమ్మలపల్లి గ్రామంలో ఉన్న యురేనియం కర్మాగారంలో పనిచేస్తున్న పి.రామకృష్ణ సేవలు ప్రశంసనీయమని పలువురు కొనియాడారు. ఉద్యోగ విరమణ సందర్భంగా శనివారం ఆయనను ఘనంగా సత్కరించారు. తుమ్మలపల్లి ప్లాంట్‌లో రామకృష్ణ డిజిఎంగా (మెకానికల్) యుసిఐఎల్‌లో పనిచేశారు. ఈ సందర్భంగా కంపెనీ జనరల్ మేనేజర్ ఎమ్మెస్ రావు, డిజిఎం (మిల్లు) సుమన్ సర్కార్ శాలువాలతో ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో కె రావు, శేఖర బాబు, మోహన్‌రెడ్డి చంద్రశేఖర్, బ్రదరాన్ ,రాంబాబు, వాసు, ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

'అన్ని రాజకీయ పార్టీలు మోసం చేశాయి'

జమ్మలమడుగు రూరల్ : మాదిగలను అన్ని రాజకీయ పార్టీలు మోసం చేశాయని, ఇక ఏ పార్టీని నమ్మకుండా ఎంఎస్‌పికి మాదిగలు, మాదిగ ఉప కులాలు ఓటేయాలని ఉమ్మడి కడప జిల్లా సీనియర్ నాయకులు శివయ్య మాదిగ కోరారు. స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో శనివారం ఎంఎస్, ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కడప జిల్లా ఎంఎస్పి సీనియర్ నాయకులు శివయ్య మాదిగ మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ కోసం జులై చివరి వారంలో 30 లక్షల మంది మాదిగలతో హైదరాబాదులో జరిగే మహాసభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ మానికొండ వెంకటేష్ మాదిగ, మాదిగ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు విజయరాణి మాదిగ మాట్లాడారు. అనంతరం పలు మండలాలకు నూతన కమిటీలను ప్రకటించారు.

ప్రమాదాలకు హేతువు.. ఆవుల సంచారం

- యజమానుల నిర్లక్ష్యంతో అనారోగ్యానికి గురవుతున్న వైనం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల పట్టణంలో ఆవుల సంచారం ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. పట్టణంలో ఎక్కడ చూసినా ఆవుల గుంపులు గుంపులుగా దర్శనమిస్తున్నాయి. వీటిని వేగ నిరోధకాలుగా వాహన చోదకులు భావిస్తున్నారు. వీటి ఎక్కడపడితే అక్కడ రోడ్డుకు అడ్డంగా పడుకుని ఉండడం వల్ల చాలాసార్లు ప్రమాదాలు కూడా జరిగాయి. అలాగే వాహనాలు ఢీకొని గోవులు కూడా గాయపడిన రోజులు ఉన్నాయి. వీటి నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకున్నారా అని ప్రశ్నిస్తే లేదనే సమాధానం ప్రజల నుంచి వినవస్తోంది. వీటి వల్ల ప్రమాదం అనే మాట అటు ఉంచితే ఇవి జబ్బుల పాలవుతున్నాయి. ముఖ్యంగా నిషేధిత ప్లాస్టిక్ కవర్లను తినడం వల్ల ఆరోగ్య సమస్యలు కొని తెచ్చుకుంటున్నాయి. ఒకవేళ ఆవులు ప్రమాదాల వల్ల గాయపడితే పట్టించుకునే వారు కూడా కరువయ్యారు. గాయాలపాలైన ఆవులను ఎవరు పట్టించుకోని కారణంగా వాటికి పురుగులు కూడా పడుతున్నాయి. ఈ పరిస్థితిలో 'స్నేహిత అమృత హస్తం సేవా సమితి సంస్థ కలుగజేసుకుని వాటికి వైద్యం అందించిన రోజులు కూడా ఉన్నాయి. గోవుల మీద ప్రేమతో దుకాణాల యజమానులు గోవులకు ఆహారం, గడ్డికి బదులు పిండి, కూరగాయల వంటివి ఆరకొర పెట్టడం వలన కూడా గోవులు జబ్బుపడుతున్నాయని పలువురు



పట్టణంలోని రోడ్లపై తిరుగుతున్న ఆవులు

అభిప్రాయపడుతున్నారు. వీటికంతటికి కారణం ఒకటే. కేవలం ఆవుల యజమానులు పట్టించుకోకపోవడమే. గర్భం దాల్చిన ఆవుల పరిస్థితి మరీ దారుణంగా ఉంటుంది. అవి పలు సందర్భాల్లో నరకం చూస్తున్నాయి. ఆవులను ఊరి బయటకు తరలించాలని మున్సిపల్ అధికారులు గతంలో వాటి యజమానులకు తాఖీదులు జారీ చేశారు. అయినా వారు ఏమాత్రం ఖాతరు చేయలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఆవులు అనారోగ్యపాలు కాకుండా ఉండేందుకు గోశాలకు తరలించేలా అధికారులు కృషి చేస్తారని ఆశిద్దాం.

ఆరోగ్యానికి శారీరక శ్రమ చాలా అవసరం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలంటే శరీరక శ్రమ ఎంతో అవసరమని ప్రముఖ వైద్యులు డాక్టర్ టి.డి.వరుణ్‌కుమార్‌రెడ్డి సూచించారు. ప్రపంచ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఆయన మాట్లాడారు. ఈ మధ్య కాలంలో యుక్త వయసులోనే గుండె జబ్బుల వ్యాధి రావడం విచారకరమన్నారు. ఇం దుకు అనేక కారణాలని ఆయన వివరించారు. వంశ పారంపర్యం, వయసు, మద్యపానం, ధూమ పానం, ఊబకాయం, శారీరక శ్రమలేకపోవడం, రక్తపోటు, మధుమేహం, వత్తిడి అని తెలిపారు. మొదటి రెండు కారణాలు మన చేతుల్లో లేక పోయినప్పటికీ మిగిలిన వాటికి మన తప్పిదమే కారణమవుతుందన్నారు. వీటి వల్ల రక్తనాళాలకు సంబంధించిన జబ్బులు వచ్చే అవకాశం ఉందన్నారు. రక్తనాళాల వల్ల రక్త ప్రసరణ జరిగి మనిషి ఆరోగ్యంగా ఉంటారన్నారు. రక్తనాళాలు



డాక్టర్ టిడి వరుణ్‌కుమార్‌రెడ్డి

సరిగా పనిచేయకపోవడంతో గుండెపోటు, పక్ష వాతం, కిడ్నీలు పనిచేయకపోవడం, కంటిచూపు మందగించడం వంటి వ్యాధులొస్తాయన్నారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోకపోవడంతో జబ్బులకు దారి తీస్తుందన్నారు. ప్రతిరోజు దాదాపు ఒక గంట పాటు శారీరశ్రమ అవసరమన్నారు. ఒత్తిడి తగ్గించుకోవడానికి యోగా, ధ్యానం చేయాలన్నారు. నడక ఒక మంచి వ్యాయామమని పేర్కొన్నారు. నడక వల్ల ఒత్తిడి కూడా దూరమవుతుందన్నారు. మనం తీసుకునే ఆహారంలో రసాయనాలు కలవడం వల్ల క్యాన్సర్ వ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు. మన ఇంట్లో వండే ఆహారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మాంసాహారం మితంగా ఉండాలన్నారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. వీలైనంత వరకు మనసు ప్రశాంతంగా ఉంచుకోవాలన్నారు. ఒకసారి అనారోగ్యానికి గురైతే అన్ని రకాలుగా నష్టపోతామని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే అభివృద్ధి, ఆనందం మన పాదాల దగ్గరే ఉంటుందన్నారు. 'ఆరోగ్యమే మహాభాగ్యం' అన్న మన పెద్దలు చెప్పిన నానుడిని దృష్టిలో ఉంచుకొని సుఖంగా జీవించాలని డాక్టర్ టిడి వరుణ్‌కుమార్ తెలిపారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



జమ్మలమడుగు రూరల్ : ధ్రువపత్రాలను అందజేస్తున్న ఆర్‌డిఓ, అధికారులు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, జగనన్న సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ వైస్ ఛైర్మన్ వైస్ మనోహర్‌రెడ్డి, ఛైర్మన్ వల్లపు వరప్రసాద్ సూచించారు. పెద్ద రంగాపురం గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మరో ముఖ్యమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో కమిషనర్ నరసింహారెడ్డి, వైస్ ఛైర్మన్ హఫీజ్, కౌన్సిలర్, వైసిపి నాయకులు రాజుల పురుషోత్తంరెడ్డి, బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు. **వేంపల్లె :** జగనన్న ప్రభుత్వం అమలు చేసే ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, ఎంపిపి లక్ష్మి గాయత్రి కోరారు. మండలంలోని ఇడుపులపాయ గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సభలో కుల ఆదాయ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, ఎపిఐఐసి రాష్ట్ర డైరెక్టర్ చంద్రఓబుల్‌రెడ్డి, ఇడుపులపాయ సర్పంచ్ చలపతి, వైసిపి నాయకులు గోపి, శ్రావణ్‌కుమార్, కృష్ణతేజ, శంకరయ్య, ఎంపిడిఓ మల్లికార్జునరెడ్డి, గృహ సారథులు, గ్రామ సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులు, మండల అధికారులు పాల్గొన్నారు. **పులివెందుల రూరల్ :** జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలల్లోకి తీసుకెళ్లాలని ఆర్‌డిఓ శ్రీనివాసులు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లకు సూచించారు. మోరగుడి సచివాలయం-1లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా ప్రజలు 11 ధ్రువపత్రాలు ఉచితంగా పొందవచ్చన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటరామిరెడ్డి, సర్పంచ్ సిజె కొండయ్య, తహశీల్దార్ గుర్రప్ప, ఎంపిడిఓ అరుంధతి, పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి, ఎంపిటిసి, జెడ్పీటీసీ, ప్రజలు పాల్గొన్నారు. **దువ్వూరు :** చింతకుంట గ్రామపంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి ప్రజలకు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జగదీశ్వర్‌రెడ్డి, తహశీల్దార్ రమాకుమారి, చింతకుంట సర్పంచ్ కోగటం వీరారెడ్డి, భోంతపల్లి వెంకటసుబ్బారెడ్డి, జగనంరెడ్డి శంకర్‌రెడ్డి, మండల అధికారులు, నాయకులు పాల్గొన్నారు. **జమ్మలమడుగు :** స్థానిక 1,2 వార్డ్ పరిధిలోని 541 అర్జీలకు పరిష్కారం అందించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని నవాబ్ పేట సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఛైర్ పర్సన్ వెల్లాల శివమ్మ ప్రారంభించారు. కుల పత్రాలను వెల్లాల శివమ్మ, కౌన్సిలర్ ముల్లా జానీ, కో-ఆప్షన్ సభ్యులు నల్లి బ్రదర్స్ అందజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కెకె రామిరెడ్డి, పాలూరు నరసింహులు, మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, మున్సిపల్ అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు. **చాపాడు :** పల్లవోలులో జగనన్న సురక్ష గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామసభలో 386 మంది లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందజేశామని మండల ప్రత్యేక అధికారి సుదర్శన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ రాజ్యలక్ష్మమ్మ, డిప్యూటీ తహశీల్దార్ భవాని, ఎ. మ్యాగీ, జూనియర్ అసిస్టెంట్ మధు, పంచాయతీ కార్యదర్శి రాణి, వీఆర్‌ఒ ఇస్మాయిల్, వైఎస్ ఎంపిపి ఎస్.సుందరమ్మ, సర్పంచ్ ప్రసాద్, నాయకులు రమణయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **ముద్దనూరు :** జగనన్న సురక్ష ప్రజలకు రక్ష అని మాజీ ఎంపిపి మునిరాజారెడ్డి అన్నారు. పెనికలపాడు సచివాలయం-2లో ఆయన ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సూర్యనారాయణరెడ్డి, మండల సచివాలయం కన్వీనర్ సమంత్ యాదవ్, కొత్తపల్లె సర్పంచ్ అరుణ రెడ్డి, మాజీ సర్పంచ్ రామిరెడ్డి, నాయకులు లక్ష్మిరెడ్డి, ఎంఎల్‌ఒ నరేంద్రరెడ్డి, రఘురామిరెడ్డి, అధికారులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల :** ఎర్రగుంట్ల నగర పంచాయతీ పరిధిలోని స్థానిక రాజీవనం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్మన్ మూలే హర్షవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్, వార్డు కౌన్సిలర్లు అలీ, ప్రశాంత్, మున్సిపల్ మేనేజర్ పుల్లయ్య, మెప్మా సిఐ వసంత్, డిఓఐ వినోద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. రూరల్ పరిధిలోని నిడుజివ్వి గ్రామంలో ఎంపిడిఓ భాగ్యలక్ష్మి, ఈఓర్డీ డిప్యూటీ తహశీల్దార్ రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **పెద్దముడియం :** భీమగుండం గ్రామంలో జగనన్న సురక్ష కార్య క్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటరమణయ్య, తహ శీల్దార్ జ్యోతి రత్నకుమారి, వ్యవసాయ అధికారి రఘునాథ్, ఎంపిటిసి సుజాత, గ్రామ సర్పంచ్ నాగేశ్వర, మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, స్థానిక వైసిపి నాయ కులు రాఘవరెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

గణిత ఉపాధ్యాయుడికి అభినందనలు

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు బాల, బాలికల జడ్‌పి ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు డి.శ్రీనివాసులును రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్ అభినందించారు. శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డుల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. శుక్రవారం ఉదయం పాఠశాలలో డిజిటల్ బోర్డులో ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను రికార్డ్ చేసుకుని పరిశీలించారు. బాలికల ఉన్నత పాఠశాలలో డిజిటల్ బోర్డు మీద పాఠ్యాంశాలు బోధించిన గణిత ఉపాధ్యాయులు డి.శ్రీనివాసులు పిల్లలకు బోధించిన తీరును ప్రశంసించారు. అదే డిజిటల్ మీద గణిత ఉపాధ్యాయుడిని అభినందిస్తున్న సందేశాన్ని స్వయంగా రాసి సంతకం చేసి ఫోన్ నెంబర్ వేశారు. తరగతి గదులలో చివరి బెంచ్‌లో కూర్చుని విద్యార్థులకు చివరి వరకు స్పష్టంగా కనిపిస్తున్నాయా లేదో ఎంఇఒ, పద్మలత చేత డిజిటల్ బోర్డు మీద రాయించి బోర్డుల పనితీరును పరిశీలించారు.

మహిళలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి - దువ్వూరు

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో దాన్ టు డస్క్ కార్యక్రమంలో భాగంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆవరణలో శనివారం నిత్యావసర వస్తువులు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా కోట సురేష్ బాబు, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ అనుమల వేణుగోపాల్ శెట్టి మాట్లాడుతూ దాన్ టు డస్క్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామంలోని పేదలకు సాయం, గ్రామానికి సేవలం దించిన ప్రముఖులకు సన్మాన కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఆర్మీలో ఉద్యోగ విరమణ చేసిన రామచంద్రుడికి సన్మానం చేశారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆర్ఎంపి వైద్యులు ఆర్శ్రీధర తిరుమల రావును సన్మానించారు. దువ్వూరు వాసవి క్లబ్ సభ్యులు ఆరవేటి నాగేశ్వరరావు, కొప్పోలు కిషోర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లింగం వెక్కానెడారామయ్య, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ ఈపూరి సత్యనారాయణ, పేర్ల శేషయ్య పాల్గొన్నారు.



చీరలు పంపిణీ చేస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

ఘనంగా వెంకటప్ప జయంతి


ప్రజాశక్తి - పులివెందుల టౌన్

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆది గురువు వెంకటప్ప జయంతి వేడుకలు శనివారం వెంకటప్ప కుటుంబ సభ్యులు, ప్రముఖ రాజకీయ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటప్ప విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని ఘరండాల బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన వెంకటప్ప, దివంగత సిఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వెంకటప్ప మనవడు లింగమూర్తి ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వైఎస్ మనోహర్ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు నివాళులర్పించారు.

ముద్ర రుణాలు ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

చేనేత కళాకారులకు ముద్ర రుణాలు ఇప్పి చేనేత పరిశ్రమను ప్రోత్సహించాలని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బిడిగింజల విజయలక్ష్మి కోరారు. ఆ మేరకు ఆమె శనివారం చేనేత కళాకారులతో పట్టణంలోని ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంక్, కెనరా బ్యాంక్ మేనేజర్లను కలిశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ చేనేత కళాకారులకు బ్యాంకర్లు ముద్ర రుణాలు అందించి ప్రోత్సహించాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేనేతలను ఆదుకునేందుకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిడిగింజల చంద్రమౌళి, చేనేత కళాకారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



రుణాలివ్వాలని కోరుతున్న బిడిగింజల విజయలక్ష్మి

ఏటూరు ఆర్‌బికెలో అవకతవకలు

ప్రజాశక్తి - కొండాపురం

2022 ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఉచిత పంటల బీమా సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది. ఆ మేరకు రైతులు పంటలకు బీమా సౌకర్యం పొంద వచ్చు. అదే అవకాశంగా భావించిన కొందరు అక్రమార్కులు సద్వినియోగం చేసుకుంటున్నారు. కొండాపురం మండలం ఏటూరు సచివాలయ పరిధిలో రైతు భరోసా కేంద్రంలో అక్రమాలు జరిగినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ఏటూరు గ్రామ సచివాలయ పరిధిలో బీని నిమ్మ రైతులు 350 మంది రైతులు 641.13 ఎకరాల్లో బీని సాగు చేసినట్లు చూపించారు. కానీ ఏటూరు సచివాలయ పరిధిలో 300 నుండి 350 ఎకరాలకు మించి బీని సాగులో లేదని, కొందరు అక్రమార్కులు అధికారుల ఒత్తిడి తెచ్చి, తప్పుడు లెక్కలు చూపించి సాగులోలేని భూములను కూడా సాగులో ఉన్నట్లు.. జామ, సపోట, మామిడి వంటి వాటిని కూడా సాగుచేసినట్లు చూపించి ప్రభుత్వం నుండి పరిహారం పొందడానికి ప్రయత్నం చేశారని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఏటూరు సచివాలయ పరిధిలో పూర్తిస్థాయిలో విచారించి వాస్తవ గణాంకాలు వెలికితీయాలని, నిజమైన రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

ప్రజల చెంతకే ప్రభుత్వ వైద్యం

ప్రజాశక్తి - చాపాడు

గ్రామాల్లో ప్రజల చెంతకే ప్రభుత్వ వైద్యం అందుతుందని మండల వైద్యాధికారి శ్రీవాణి తెలిపారు. పల్లవోలు గ్రామంలో శనివారం 104 వైద్య సేవలను అందించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి 15 రోజులకు ఒకసారి 104 గ్రామానికి వెళ్లి ఉదయం నుంచి సాయంత్రం వరకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ద్వారా ఇంటికే పరిమితమైన వారికి కూడా సేవలు అందజేస్తున్నామన్నారు. బిపి, షుగర్ వంటి వ్యాధులకు ఉచితంగా మందులు అందజేసి ఎప్పటికప్పుడు పరీక్షలు చేస్తున్నామన్నారు. వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ద్వారా అర్బుదైన సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటున్నారన్నారు. కార్యక్రమంలో సిహెచ్‌ఒ మహాదేవ యాదవ్, క్లస్టర్ పర్యవేక్షకులు భాస్కర్, విలేజ్ హెల్త్ క్లినిక్ సిహెచ్‌ఒ, ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

సిఎం పర్యటన ప్రాంతాల పరిశీలన

పులివెందుల టౌన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా పర్యటన నిమిత్తం ఈనెల 8న పులివెందులకు విచ్చేస్తున్నారు. ముఖ్యమంత్రి 8, 9 తేదీల్లో జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్నారు. ఈనెల 8న ఇడుపులపాయ ఎస్టేట్ చేరుకుంటారు. తన తండ్రి వైఎస్ సమాధి వద్ద నివాళులర్పిస్తారు. అనంతరం సింహాద్రిపురం, పులివెందుల మండల ప్రజా ప్రతినిధులతో ముఖాముఖి నిర్వహిస్తారు. అక్కడ బస చేసి, 9న పులివెందులలో సుమారు రూ.100 కోట్ల అభివృద్ధి పనులను సిఎం ప్రారంభించనున్నారు. ఆయా కార్యక్రమాలను శనివారం పాడా ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి, మునిసిపల్ ఇన్‌ఛార్జ్ వైఎస్ మనోహర్‌రెడ్డి, మునిసిపల్ ఛైర్మన్ డాక్టర్ వి.వర ప్రసాద్, మునిసిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి పరిశీలించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఒఎస్‌డి అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల న్నారు.

చింతకుంటలో 'భవిష్యత్తుకు గ్యారంటీ'

దువ్వూరు : చింతకుంట గ్రామ పంచాయతీలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని శనివారం పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ పై ప్రజల్లో ఆరాగాన పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పలు పథకాల గురించి ప్రజలకు వివరించారు. చింతకుంట చెరువులో దాదాపు వందల ట్రాక్టర్లతో మట్టిని తరలించి సొమ్ము చేసుకున్నారని, రజకుల స్మశానాన్ని కూడా కొందరు వైసిపి నాయకులు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. భాజీపేట మండలంలో బీసి ఉద్యోగి శ్రీధర్‌రెడ్డి స్కూల్లో విద్యార్థిని కొట్టి చంపారని ఆరోపించారు. ఒక్కసారి తమకు అవకాశం ఇస్తే టిడిపి ప్రభుత్వం చేసే పనులను మీరే గుర్తిస్తారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బొర్రెడ్డి రమణారెడ్డి, రైతు నాయకుడు కారుపర్తి సంజీవరెడ్డి, చింతకుంట మాజీ సర్పంచ్ హన్మేన్ సా, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు కుటుంబాలు టిడిపిలో చేరిక

ముద్దనూరు : మండలంలోని నల్లబల్లె గ్రామంలో శనివారం టిడిపి జమ్మలమడుగు ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బిరామిరెడ్డి సమక్షంలో పలు కుటుంబాలు టిడిపిలో చేరాయి. అనంతరం టిడిపి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామానికి చెందిన బాలయ్య కుటుంబాలు వారు మోహన్‌రెడ్డి, రమణారెడ్డి, మదన్‌రెడ్డి, బాబుల్‌రెడ్డి, జయప్రకాశ్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, జయరామిరెడ్డి, పూల వరదయ్య కుటుంబానికి చెందిన ప్రసాద్, రమణారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి కుటుంబాలను భూపేష్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

ఎస్‌విగా వెంకటకృష్ణయ్య బాధ్యతల స్వీకరణ

మైలవరం : మైలవరం ఎస్ఐగా వెంకటకృష్ణయ్య శని వారం బాధ్యతలను స్వీకరించారు. ఆయన ఎర్రగుంట్ల టౌన్ నుంచి ఇక్కడికి బదిలీ అయ్యారు. ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. ఎలాంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

మహారాజశ్రీ కమలాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO.642/2022 in O.S.NO. 171/2022

పుత్తా శంకర్ రెడ్డి, తండ్రి పుత్తారెడ్డి, వయస్సు 66 సం॥, జంగంపల్లి గ్రామము, కె.అప్పాయపల్లె పోస్టు, కమలాపురం మండలం, కడప జిల్లా. ...పిటిషనరు/వాది

వర్సెస్

గోనుల యల్లారెడ్డి, తండ్రి సుబ్బారెడ్డి, వయస్సు 32 సం॥, బిజినెస్, డోర్‌నెం. 6/46-బి, జంగంపురం గ్రామం, గొల్లపల్లె పోస్టు, కమలాపురం మండలం, కడప జిల్లా. ...రెస్పాండెంట్/ప్రతివాది

రెస్పాండెంటుకు నోటీసు

పైన కనపరచిన పిటిషను, నరకు పిటిషన్‌ను నిర్ణయించుటకు కోర్టుకు తమరు హాజరు కావలసినదిగా ... 26/7/2023వ తేదిన ఉ॥గం॥ 10.30ని॥లకు ... లేని యెడల ఏకపక్షముగా తీర్పు చేయబడును.

//By Court Order//

B. SREENIVASULU, B.A.,L.L.B.,
Advocate,
Kamalapuram.

మహారాజశ్రీ కమలాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO. 171/2022

పుత్తా శంకర్ రెడ్డి, తండ్రి పుత్తారెడ్డి, వయస్సు 66 సం॥, జంగంపల్లి గ్రామము, కె.అప్పాయపల్లె పోస్టు, కమలాపురం మండలం, కడప జిల్లా. ...వాది

వర్సెస్

గోనుల యల్లారెడ్డి, తండ్రి సుబ్బారెడ్డి, వయస్సు 32 సం॥, బిజినెస్, డోర్‌నెం. 6/46-బి, జంగంపురం గ్రామం, గొల్లపల్లె పోస్టు, కమలాపురం మండలం, కడప జిల్లా. ...ప్రతివాది

ప్రతివాదికి సమను

పైన కనపరచిన వాది, ప్రతివాది ఆయన నిర్ణయం ... 26/7/2023వ తేదిన ఉ॥గం॥ 10.30 ని॥లకు ... లేని యెడల ఏకపక్ష తీర్పు చేయబడును.

వాయిదా తేది:26/7/2023

//By Court Order//

B. SREENIVASULU, B.A.,L.L.B.,
Advocate,
Kamalapuram.

మహారాజశ్రీ కడప ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No. 161/2022

D.R.K.No. 74/2019

M/s రమా శ్రీరామ్‌చిట్స్ ప్రై లిమిటెడ్, కడప. Rep.by Director/Foreman/Manager. ...డిక్రీహోల్డర్/D.Hr

Vs

ఆర్.షకీలాబీ మరియు ఇతరులు. ...J.drs

Jdr No.5: సురసుర సుజాత, W/o Late ఎస్.గంగాధర్, 37 సం॥లు.

Jdr No.6: సురసుర గౌరినాథ్, S/o Late ఎస్.గంగాధర్, 23సం॥లు.

Jdr No.7: సురసుర గౌతమ్‌కృష్ణ, S/o Late ఎస్.గంగాధర్, 19సం॥లు.

All are Residing at D.No.6/45, శేఖరంగాయపల్లి, శెట్టిపాలెం(గ్రామము), మైదుకూరు (మం), కడప జిల్లా.

Jdrs 5to 7లకు EPలో నోటీసులు

పిటిషనరు/డిక్రీహోల్డర్ పై జెడిఆర్‌ఎస్ 5,6,7లపై E.P దాఖలు చేసివున్నారు. ... Death Benefits, arrears of Leave encashment ... 21.7.2023 తేదిన ఉదయం 10గం॥ 30ని॥లకు ... లేని యెడల మీ పై E.P.ని ఏకపక్షముగా తీర్మానించబడును.

//By Order of the Hon'ble Court//

జి.శ్రీనివాసులునాయుడు
D.Hr తరఫున అడ్వకేటు,
కడప.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, PRODDATUR

I.A.No. 184/2020

O.S.No. 75/2020

Pochana Sreenivasulu Reddy, S/o Late Bala Konda Reddy, Hindu, Business, aged 45 Years, R/o.D.No.20/435, Modempalli Street, Proddatur Town and Mandal Kadapa District. ...Petitioner/Plaintiff

Vs

Mittamanupalle Abdul Hai having died his Lrs 1to3.

1. Mittamanupalle. Sema, Muslim, W/o Late Abdul Hai, House wife.
2. Mittamanupalle Tazbeen, D/o late Abdul Hai, Muslim.
3. Mittamanupalle Tasmeen, D/o Late Abdul Hai, Muslim.

All are Residing at D.No.4/36, Vanipenta Village, Mydhukur Town, And Mandal, Kadapa District. ...Respondents/Defendants

NOTICE AND SUMMON

పై నంబరు దావా మరియు పిటిషనును పిటిషనరు (వాది) రెస్పాండెంట్లు (ప్రతివాదులు)పైన పిటిషను వేసివున్నారు ... I.A.No.184/2020 ... 5/7/2023 తేదిన పై కోర్టు వారి వద్ద ఉదయం 10:30గం॥లకు ... తీర్మానించబడును.

వాయిదా తేది: 5/7/2023.

//By Order of the Court//

N. KIRAN KUMAR
Advocate, Proddatur.